# కరెంట్ మీటర్

మీ జీకే.. ఓకేనా?

**1** 20వ శతాబ్దానికి చెందిన ఓ ప్రసిద్ధ నిర్మాణం 2023 అక్టోబర్ 20 నాటికి 50 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఆ వాస్తుశిల్ప అద్భుతం పేరేంటి? ఎక్కడ ఉంది?

**2** ప్రపంచంలో ఇప్పటివరకు అతి ఘాటైన మిరపకాయగా కరోలినా రీపర్ పేరుగాంచింది. దీని స్థానంలో ఇటీవల అత్యంత ఘాటైన మిరపకాయగా గిన్నిస్ రికార్డుల్లో చోటు దక్కించుకుంది. అది ఏది?

**3** అంతర్జాతీయ సినిమా రంగంలో ప్రతిష్ఠాత్మకమైన ఆస్కార్ యాక్టర్స్ బ్రాంచ్‌లో హాలీవుడ్ నటులతోపాటు చోటు దక్కించుకున్న తెలుగు నటుడు ఎవరు?

**4** వీధికుక్కల దాడిలో గాయాలై మెదడులో రక్తస్రావం జరిగి ప్రముఖ వ్యాపారవేత్త పరాగ్ దేశాయ్ (49 ఏండ్లు) ఇటీవల మరణించారు. ఆయన ఏ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్నారు?

**5** ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో ఏటా దసరా ఉత్సవాల సందర్భంగా రావణ దహన కార్యక్రమం నిర్వహిస్తారు. 50 ఏండ్ల చరిత్ర కలిగిన ఈ కార్యక్రమంలో రావణ దహనంలో పాల్గొన్న తొలి మహిళగా వార్తల్లో నిలిచిన బాలీవుడ్ నటి ఎవరు?

**6** అంతర్జాతీయ క్రికెట్‌లో భారత జట్టు స్పిన్ బౌలింగ్‌కు, స్పిన్ బౌలింగ్‌లో బ్యాటింగ్‌కు ప్రసిద్ధిచెందింది. అలాంటి స్పిన్ బౌలింగ్ రూపశిల్పుల్లో ఒకరైన క్రికెటర్ ఇటీవల మరణించారు. ఆయన ఎవరు?

**7** స్వేచ్ఛ, సమానత్వం, హుందాతనం కోసం పోరాడిన వారికి యూరోపియన్ యూనియన్ పార్లమెంట్ ఏటా ఇచ్చే 'సఖరోవ్ ఫ్రీడమ్ ఆఫ్ థాట్ పురస్కారం' 2023 సంవత్సరానికి ఎవరికి ప్రదానం చేశారు?

**8** భూమ్మీద అతి ఎక్కువ కాలంపాటు బతికిన శునకంగా గిన్నిస్ రికార్డు సాధించిన కుక్క అక్టోబర్ 21న మరణించింది. దాని పేరేంటి?

**9** న్యాయశాస్త్రంలో అందించిన అత్యున్నత సేవలకు గాను అమెరికాలోని హార్వర్డ్ లా స్కూల్ ఇచ్చే 'అవార్డ్ ఫర్ గ్లోబల్ లీడర్‌షిప్' పురస్కారం ఈ ఏడాది ఎవరు అందుకున్నారు?

**10** వన్డే ప్రపంచ కప్ చరిత్రలో వికెట్ కీపర్‌గా అత్యధిక పరుగులు చేసిన రికార్డును ఏ దేశపు బ్యాటర్ సొంతం చేసుకున్నాడు?




## జవాబులు

1. ఒపెరా హౌస్, ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో ఉంది.
2. పెప్పర్ ఎక్స్ (అమెరికాకు చెందిన ఈడీ కర్రీ దీన్ని పండిస్తున్నారు)
3. జూనియర్ ఎన్టీఆర్
4. వాఘ్ బక్రీ టీ
5. కంగనా రనౌత్
6. భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ బిషన్‌సింగ్ బేదీ (77 ఏండ్లు)
7. ఇరాన్‌కు చెందిన జినా మహ్సా అమిని (గతేడాది హిజాబ్ నిరసనల్లో మరణించారు)
8. రఫీరో డో అలెంటెజో జాతికి చెందిన బోబి (31 ఏండ్లు)
9. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్
10. దక్షిణాఫ్రికా బ్యాటర్ క్వింటన్ డికాక్ (బంగ్లాదేశ్‌పై 174 పరుగులతో)